మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక


పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 77 | మంగళవారం | 26 - 08 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## నేత్రదానం చేయండి




3లో..

- కేసుల నమోదు చేయాలని ఆదేశం
- ఎరువుల లభ్యత, సరఫరాపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- విజిలెన్స్ తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశం



## ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై
# చంద్రబాబు సీరియస్



మన గళం, అమరావతి : ప్రైవేట్ డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్‌ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువుల లభ్యత సరఫరా లో తేడా రాకూడదని స్పష్టం చేశారు. ఇవి బ్లాక్ మార్కెట్‌కు పోకుండా నిఘా పెట్టాలని ఆదేశాలిచ్చారు. ఆకస్మిక తనిఖీలు చేయాలని పక్కదారి పట్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. వ్యవసాయే తర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు ఆదేశాలిచ్చారు. బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. ఎరువుల లభ్యత, సరఫరాపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన సీఎస్, డీజీపీ, వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఎరువుల సరఫరాపై సీఎం ఆరా తీశారు. అవసరానికి తగినంత యూరియా అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. విజిలెన్స్ తనిఖీలు ముమ్మరంగా చేపట్టి 2 లో..



## పాకిస్థాన్‌కు వరద హెచ్చరికలు
# జారీ చేసిన భారత్

- జమ్మూలోని తావి నదికి భారీ వరద ముప్పుపై సమాచారం
- దౌత్య కార్యాలయం ద్వారా ఇస్లామాబాద్‌ను అప్రమత్తం చేసిన న్యూఢిల్లీ

మన గళం, న్యూఢిల్లీ : పాకిస్థాన్ తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, భారత ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించింది. జమ్మూలోని తావి నదికి భారీ వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్‌ను అప్రమత్తం చేసింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు అత్యంత క్లిష్టంగా ఉన్న తరుణంలో, దౌత్య మార్గాల ద్వారా ఈ సమాచారాన్ని అందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్థాన్ మీడియా 2 లో..

## ప్రధాని విద్యా రికార్డును
# బహిర్గతం చేయరు



- ఢిల్లీ హైకోర్టు తీర్పు

మన గళం, న్యూఢిల్లీ : ప్రధాని మోదీ బ్యాచిలర్ డిగ్రీకి సంబంధించిన సమాచారాన్ని బహిర్గతం చేయడం కుదరదని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. దీనికి సంబంధించి ప్రధాన సమాచార కమిషన్ ఇచ్చిన ఆదేశాన్ని ఢిల్లీ హైకోర్టు పక్కన పెట్టింది. సమాచార హక్కు పిటిషన్‌కు ప్రతిస్పందనగా ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిగ్రీ వివరాలను బహిర్గతం చేయాలని పేర్కొంటూ ప్రధాన సమాచార కమిషన్ ఇచ్చిన ఆదేశాన్ని ఢిల్లీ హైకోర్టు నిలిపివేసింది. ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ సచిన్ దత్తా ప్రధాని విద్యా 2 లో..



## ఏపీ ప్రభుత్వం మరో
# కీలక నిర్ణయం

### గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

మన గళం, అమరావతి : వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పండుగను 2 లో..

## 'తల్లికి వందనం' పథకానికి
# నిధులు విడుదల

- మొత్తం రూ. 325 కోట్లు మంజూరు చేస్తూ లోకేశ్ కీలక నిర్ణయం
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లులకు ఆర్థిక చేయూత




మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకం అమలులో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరిస్తూ, రూ. 325 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు త్వరలోనే ఆర్థిక సహాయం అందనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని రూపొందించారు. పేదరికం కారణంగా పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకూడదన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యా రంగంలో 2 లో..

## బహిరంగ క్షమాపణలు చెప్పండి!



- ఇవేం దిక్కుమాలిన జోకులు..
- కమెడియన్లకు సుప్రీం కోర్టు ఆదేశం

మన గళం డెస్క్ : వికలాంగులను లక్ష్యంగా చేసుకుని "సున్నితత్వం లేని జోకులు" వేస్తూ హాస్యం చేసినందుకు సోమవారం సుప్రీంకోర్టు హాస్యనటులపై తీవ్రంగా మండిపడింది. వారి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై బహిరంగ క్షమాపణలు చెప్పాలని, వారికి జరిమానాలు కూడా విధించాలని కోర్టు ఆదేశించింది. వికలాంగుల హక్కుల సంస్థ అయిన క్యూర్ ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సూర్య కాంత్, జోయ్‌మల్య బాగ్చిల ధర్మాసనం విచారిస్తూ ఈ ఈ ఆదేశాలు ఇచ్చారు. హాస్యనటులు సమయ్ రైనా, విపున్ గోయల్, బల్రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సోనాలి ఠక్కర్, నిశాంత్ జగదీష్ తన్వర్ తమ స్టాండ్-అప్ కంటెంట్‌లో వికలాంగులను ఎగతాళి చేశారని పిటిషన్‌లో 2 లో..



Government of Andhra Pradesh / ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
Consumer Affairs, Food & Civil Supplies Department
వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ
National Food Security Act, 2013 / జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013
RICE CARD / రైస్ కార్డు

| | |
|---|---|
| బియ్యం కార్డు రకం | NFSA/AAY |
| బియ్యం కార్డు నెం. | |
| కుటుంబ పెద్ద పేరు | |
| పుట్టిన తేది /వయస్సు | 24-04-1985 / 39 సం. |
| కుటుంబ పెద్ద లింగం | Female / ఆడ |
| కుటుంబ సభ్యులు | 6 |
| దుకాణం ఐడి | |
| దుకాణం చిరునామా | చినకొమ్ముల,కృష్ణా జిల్లా |

## 9జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల
# పంపిణీ ప్రారంభం

మన గళం, విశాఖపట్నం : కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ 9 జిల్లాల్లో ప్రారంభమైంది. చౌకబియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రైస్ కార్డులను నేటి నుంచి పంపిణీ చేస్తోంది. లబ్ధిదారులకు సాంకేతిక హంగులతో స్మార్ట్ కార్డులు అందిస్తున్నారు. క్యూఆర్ కోడ్ వంటి ప్రత్యేకతలు రూపొందించారు. దీనివల్ల రాష్ట్రంలో ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం 2 లో..

## అంబటి రాంబాబుకు
# ఆస్కార్ ఇవ్వొచ్చు..

- అంబటి రాంబాబు ఇలాంటి సవాలు విసరడం సిగ్గుచేటు
- మంత్రి నిమ్మల సెటైర్లు



మన గళం, అమరావతి : పోలవం ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా అని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన సవాలుపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. అంబటి రాంబాబు ఇలాంటి సవాలు విసరడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి నిమ్మల రామానాయుడు లబ్ధిదారులు అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ.. అబద్ధాలు అతికినట్లు చెప్పడంలో అంబటి రాంబా 2 లో..

# పాకిస్థాన్‌కు వరద హెచ్చరికలు జారీ చేసిన భారత్



వర్గాల కథనాల ప్రకారం, ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ ఆదివారం ఈ మేరకు పాక్ ప్రభుత్వానికి సమాచారం అందించింది. సాధారణంగా సింధు జలాల ఒప్పందం కింద ఇరు దేశాల కమిషనర్ల మధ్య ఇలాంటి సమాచార మార్పిడి జరుగుతుంది. అయితే, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత ఈ ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. అప్పటి నుంచి ఒప్పందం కింద సమాచార మార్పిడి జరగడం లేదు. ఈ నేపథ్యంలో దౌత్య కార్యాలయం ద్వారా హెచ్చరికలు పంపడం ఇదే తొలిసారి. భారత్ నుంచి అందిన సమాచారంతో పాకిస్థాన్ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారని, నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారని తెలుస్తోంది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకున్న కఠిన చర్యలలో భాగంగా సింధు జలాల ఒప్పందాన్ని పక్కనపెట్టింది. అప్పటి నుంచి మూడు నదులకు సంబంధించిన నీటిమట్టాల వివరాలను పాక్‌తో పంచుకోవడం లేదు. రుతుపవనాల సమయంలో భారత్ ఇచ్చే ఈ సమాచారం, పాకిస్థాన్‌లో వరద నష్టాన్ని తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఇటీవల మే నెలలో ఇరు దేశాల మధ్య సైనిక ఘర్షణ వాతావరణం నెలకొన్న తర్వాత, సంబంధాలు మరింత క్షీణించిన తరుణంలో భారత్ ఈ చర్య తీసుకోవడం ఒక సానుకూల పరిణామంగా అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ విషయంపై ఇరు దేశాల ప్రభుత్వాల నుంచి ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ప్రధాని విద్యా రికార్డును బహిర్గతం చేయరు

రికార్డ్, డిగ్రీ గురించి సమా చారం బహిర్గతం చేయవలసిన అవసరం లేదన్నారు. అయితే, ఈ అంశంపై ఇరు పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. ప్రధానమంత్రి మోదీ విద్యా రికార్డులను బహిర్గతం చేయడంపై దాదాపు దశాబ్ద కాలంగా ఈ న్యాయ పోరాటం కొనసాగుతోంది. వాస్తవానికి, 1978లో (ఢిల్లీ యూనివర్శిటీ) నుండి పరీక్షలో ఉత్తీర్ణులైనట్టు ప్రధాని మోదీ తన ఎన్నికల అఫిడవిట్ లో చూపించారు.

ప్రధాని మోదీ విద్యా రికార్డు కోసం 2016లో దరఖాస్తుతో ఈ వ్యవహారం ప్రారంభమైంది. మూడవ పక్షానికి సంబంధించిన సమాచారాన్ని పంచుకోకూడదని నియమాలను పేర్కొంటూ విశ్వవిద్యాలయం దానిని తిరస్కరించింది. అయితే, ప్రధాన సమాచార కమిషన్ ఈ వాదనను అంగీకరించలేదు. అంతేకాదు, డిసెంబర్ 2016లో తనిఖీని అనుమతించాలని ఆదేశించింది. ప్రజాప్రతినిధి, ముఖ్యంగా ప్రధానమంత్రి విద్యార్హతలు పారదర్శకంగా ఉండాలని ఇచ్చిన ఆర్డర్ దానిని సమర్థించింది. ఈ సమాచారాన్ని కలిగి ఉన్న రిజిస్టర్‌ను ప్రజా పత్రంగా పరిగణిస్తారని కూడా పేర్కొంది. ఆ ఉత్తర్వుకు వ్యతిరేకంగా ఢిల్లీ విశ్వవిద్యాలయం హైకోర్టుకు వెళ్ళింది. భారత సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ కేసులో తన వాదనలు వినిపిస్తూ, వేలాది మంది విద్యార్థుల గోప్యత హక్కు, ప్రజలు తెలుసుకునే హక్కు కంటే విలువైందని వాదించారు. డేటాను విడుదల చేయడం ప్రమాదకరమన్నారు. విశ్వవిద్యాలయం రికార్డును కోర్టు పరిశీలన కోసం సమర్పించడానికి సిద్ధంగా ఉంటుందని, కానీ దానిని బహిరంగపరచకూడదని ఆయన చెప్పారు. రికార్డును కోరుకునే వాళ్లు.. ప్రచారం కోసమో.. లేదా రాజకీయ ఉద్దేశ్యాలతోనో కోరుతున్నారని అన్నారు. అయితే, తరపు న్యాయవాది దీనికి భిన్నంగా తన వాదన వినిపించారు. మోదీ విద్యా రికార్డును కోరుతున్న కార్యకర్తల ఉద్దేశాన్ని తాము పరిగణనలోకి తీసుకోమని వాదించారు. డిగ్రీ అనేది రాష్ట్రం మంజూరు చేసే అర్హత. ఇది ప్రైవేట్ విషయం కాదని, ప్రధానమంత్రి విద్యార్హతలు ముఖ్యమైన ప్రజా ప్రయోజనానికి సంబంధించిన విషయం అని కోర్టుకు విన్నవించే ప్రయత్నం చేశారు.

# బహిరంగ క్షమాపణలు చెప్పండి!

ఆరోపించారు. "మీరు కోర్టు ముందు క్షమాపణలు చెప్పారు, మీ సోషల్ మీడియా ముందు కూడా అదే చెప్పండి" అని న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం హాస్యనటులను ఆదేశించింది. జరిమానా లేదా ఖర్చుల ప్రశ్నను తరువాత నిర్ణయిస్తామని ధర్మాసనం తెలిపింది. జీవితంలో హాస్యం ఒక ముఖ్యమైన భాగమే అయినప్పటికీ, ఇతరులతో నవ్వడానికి, వారిని చూసి నవ్వడానికి మధ్య స్పష్టమైన రేఖ ఉందని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి నొక్కి చెప్పారు, అది అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకున్నప్పుడు సహించలేమంటూ మండిపడ్డారు. నేడు చాలా మంది ప్రభావశీలులు ప్రసంగాన్ని "వాణిజ్యీకరించడం" చేస్తున్నారని, దానిని వినోదం కోసం మాత్రమే కాకుండా లాభం కోసం కూడా ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు.

# 'తల్లికి వందనం' పథకానికి నిధులు విడుదల



తాము చేపడుతున్న సంస్కరణల్లో ఇదొక ముఖ్యమైన భాగమని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తాజాగా విడుదలైన ఈ నిధులతో, పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న లబ్ధిదారులందరికీ త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటమే కాకుండా, వారి కుటుంబాలకు కూడా కొంతమేర ఆర్థిక ఊరట కల్పిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై చంద్రబాబు సీరియస్




యూరియా, ఎరువుల స్టాక్ చెకింగ్ చేపట్టాలని చంద్రబాబు అధికారులకు ఆదేశాలిచ్చారు. అదేవిధంగా వాటిని పక్కదారి పట్టకుండా చూడాలన్నారు. యూరియా కోసం అన్నదాతలు ఇబ్బంది పడకూడదని చెప్పారు. మార్క్‌ఫెడ్ ద్వారా దాదాపు 70 శాతం మేర ఎరువులు రైతులకు సరఫరా అవ్వాలని తెలిపారు. ఫెర్టిలైజర్స్ సక్రమ వినియోగంపై కర్షకుల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఎరువులు, యూరియా లభ్యత విషయంలో రైతులకు పూర్తిస్థాయి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని చంద్రబాబు స్పష్టం చేశారు. వీటిపై వస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఫేక్ ప్రచారాలు చేస్తే గట్టిగా బదులివ్వాలని అధికారులను ఆదేశించారు. రవాణా, పరిశ్రమలు, విజిలెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు సమన్వయంతో రోజువారీ పరిశీలన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ఎక్కడైనా సమస్య వస్తే స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసుల నమోదుకు వెనుకాడొద్దని సీఎం తేల్చి చెప్పారు. ఫెర్టిలైజర్స్ ధరలు పెంచి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిపైనా కేసులు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా వీటిని పక్కదారి పట్టించారని నిర్ధారణయితే డీలర్ల లైసెన్సులు రద్దు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు ఐఎంఎఫ్ఎస్ పోర్టల్లో సమాచారం, రియల్ టైమ్ ప్రాతిపదికన సమాచారం అప్డేట్ కావడం లేదని తన దృష్టికి వచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెంటనే దానిని సరిదిద్దాలని తెలిపారు.

అత్యధికంగా ఎరువులు అమ్ముతున్న రిటైలర్లు, కొనుగోలు చేస్తున్న వారిని వెంటనే గుర్తించి దర్యాప్తు చేపట్టాలని సీఎం సూచించారు. రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల వద్ద సరిపడా నిల్వలు ఉండేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. బయట ప్రైవేట్ డీలర్ల కంటే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా ఎరువుల సరఫరా ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్), రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) వద్ద కానీ యూరియా, ఎరువుల కోసం రైతులు పడిగాపులు పడే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు.

# ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మంత్రి లోకేష్ మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ భారం మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంది. ఏపీలోని కోట్లాది మంది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేష్ వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# 9జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

కల్పించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ పంపిణీ ప్రక్రియ వచ్చే నెల 15 తేదీ వరకు 4 విడతల్లో జరగనుంది. ఉచితంగా 1.45 కోట్ల కుటుంబాలకు: 9 జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మొదలైంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కృష్ణా, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజయవాడలో వరలక్ష్మీ నగర్‌లో స్మార్ట్ రైస్ కార్డులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఆయా జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు స్మార్ట్‌కార్డులను ప్రారంభించారు. అనంతరం సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నారు. 15 రోజుల్లో 1.45 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందించనున్నట్లు ప్రభుత్వం తెలియజేసింది. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70 లక్షల కార్డుదారులతో పాటు అడ్రస్ మార్పు చేసుకున్న వారికీ స్మార్ట్ కార్డులు జారీ చేస్తున్నారు. క్యూఆర్ కోడ్ సహా పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ కార్డులు తయారు చేశారు. రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ పోస్ యంత్రాలనూ ప్రభుత్వం ఆధునికీకరించింది. స్మార్ట్ రైస్ కార్డుతో స్కాన్ చేసి బయోమెట్రిక్, ఐరిష్ గుర్తింపుతో సరకులు పంపిణీ చేసే ఏర్పాట్లు చేశారు. సరకుల పంపిణీ సమాచారం ఎప్పటికప్పుడు కేంద్ర సర్వర్‌కు చేరవేసేలా రూపొందించారు. రేషన్, సరకుల పంపిణీలో అక్రమాలు వివరించడమే లక్ష్యంగా నూతన వ్యవస్థ తెచ్చినట్లు ప్రభుత్వం తెలియజేసింది. రాష్ట్రంలో ఎక్కడి వారు ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**Smart Rice Cards Distribution Schedule**

| Sl. No. | District Name | No. of Rice Cards | Date for Card distribution |
|---|---|---|---|
| 1 | Vizianagaram | 5,68,277 | 25-08-2025 (onwards) |
| 2 | NTR | 5,87,030 | |
| 3 | Tirupati | 5,80,120 | |
| 4 | Visakhapatnam | 5,17,149 | |
| 5 | Nellore | 7,10,990 | |
| 6 | Srikakulam | 6,51,645 | |
| 7 | East Godavari | 5,59,302 | |
| 8 | West Godavari | 5,51,276 | |
| 9 | Krishna | 5,17,825 | |
| 10 | Chittoor | 5,27,680 | 30-08-2025 (onwards) |
| 11 | Kakinada | 6,36,238 | |
| 12 | Guntur | 5,85,615 | |
| 13 | Eluru | 6,14,836 | |
| 14 | Ananthapuramu | 6,57,828 | 06-09-2025 (onwards) |
| 15 | Alluri Sitharama Raju | 2,83,907 | |
| 16 | Parvathipuram Manyam | 2,73,069 | |
| 17 | Dr. B.R. Ambedkar Konaseema | 5,31,926 | |
| 18 | Anakapalli | 5,32,346 | |
| 19 | Bapatla | 4,71,382 | 15-09-2025 (onwards) |
| 20 | Palnadu | 6,30,343 | |
| 21 | Y.S.R. Kadapa | 5,73,675 | |
| 22 | Annamayya | 4,87,246 | |
| 23 | Sri Sathya Sai | 5,63,028 | |
| 24 | Kurnool | 6,68,944 | |
| 25 | Nandyal | 5,32,570 | |
| 26 | Prakasam | 6,51,820 | |

# అంబటి రాంబాబుకు ఆస్కార్ ఇవ్వొచ్చు..




బుకు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. పోలవరం పూర్తి చేయకుండా ఆయన చేతులెత్తేశారని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబుకు పోలవరం గురించి అర్థం కాలేదని అన్నారు. టీడీపీ పార్టీ దిగువ శ్రేణి నేతలకు ఉన్న అవగాహన కూడా అంబటికి లేదని విమర్శించారు. గత ప్రభుత్వం పాపం వల్లే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని ఆరోపించారు. తమ ఉనికిని కాపాడుకునేందుకే వైసీపీ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. కాగా, పోలవరం ఈ దుస్థితికి పడిపోవడానికి కారణం చంద్రబాబే అని అంబటి రాంబాబు నిన్న విమర్శించారు. పోలవరం నిర్లక్ష్యానికి, జాప్యానికి కూడా చంద్రబాబే కారణమని ఆరోపించారు. పోలవరం పూర్తవుతుందా? లేదా అన్న భావన ఏపీ ప్రజలకు కలుగుతుందని తెలిపారు. ఈ పాపానికి చంద్రబాబు అసమర్థతే కారణమని మండిపడ్డారు. ఇది వాస్తవం కాదని ఎవరైనా అంటే వారితో చర్చకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు. జగన్ ప్రభుత్వం వల్ల పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని చంద్రబాబు అంటున్నాడని మండిపడ్డారు. వాస్తవానికి నది డైవర్ట్ అయిన తర్వాత డయాఫ్రం వాల్ నిర్మాణం చేయాలని.. కానీ కాపర్ డ్యామ్‌లు పూర్తయి, స్పిల్‌వే పూర్తయిన తర్వాత వరద వస్తే.. ఆ వరద నీరు అంతా స్పిల్ వే ద్వారా డైవర్ట్ అయిన తర్వాత కాపర్ డ్యామ్ వేయాల్సి ఉంటుందని తెలిపారు. కానీ స్పిల్ వే, కాపర్ డ్యామ్ పూర్తి కాకుండా డయాఫ్రం వాల్ వేసి వెళ్లిపోయారని అన్నారు.

# టెన్త్ పాసైతే చాలు




మన గళం డెస్క్ : కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ జనరల్ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ (రేడియో ఆపరేటర్), హెడ్ కానిస్టేబుల్ (రేడియో మెకానిక్) (గ్రూప్ సి నాన్ గెజిటెడ్ పోస్టుల భర్తీకి అర్హులైన అవివాహిత పురుష, మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆగస్టు 24 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 1121 హెడ్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో హెడ్ కానిస్టేబుల్ (రేడియో ఆపరేటర్) పోస్టులు 910, హెడ్ కానిస్టేబుల్ (రేడియో మెకానిక్) పోస్టులు 211 వరకు ఉన్నాయి. పదో తరగతి అర్హతతోపాటు, సంబంధిత ట్రేడులో ఐటీఐ సర్టిఫికేట్ కలిగి ఉండాలి. దీనితోపాటు కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్మీడియట్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కూడా కలిగి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్ల వరకు గరిష్ఠంగా వయసులో సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో సెప్టెంబర్ 23, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము కింద జనరల్ అభ్యర్థులు రూ.100 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, మహిళ, ఈఎస్ఎం అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది. రాత పరీక్ష, ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.25,500 నుంచి రూ.81,100 వరకు జీతంగా చెల్లిస్తారు.

# నేత్రదానం చేయండి

– అంధత్వ నివారణకు సహకరించండి
– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : నేత్రదానం చేసి అంధత్వ నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో 40 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 వ తేది నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు 40 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించ బడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని, నేత్రదానం చేసి అంధులకు చూపు ఇవ్వాలని కోరారు. దేశంలో 1,20,000 మంది అంధత్వంతో బాధపడుతున్నారని, ప్రతి ఏడాది 25 వేల నుండి 30 వేల నేత్రాలను సేకరించగలిగితే అంధత్వాన్ని నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు. మరణానంతరం మీ కళ్ళు నశించిపోకుండా ఇద్దరు కార్నియా అంధులకు చూపును ప్రసాదించాలని కోరారు. మరణించిన వ్యక్తి సమాచారాన్ని 6 గంటల లోపల సమీపంలోని కంటి సేకరణ కేంద్రానికి ఇస్తే వైద్య సిబ్బంది వచ్చి నేత్రాలను సేకరిస్తారని తెలిపారు. నేత్రదానం అన్ని దానాల్లోకి గొప్ప దానం అని, చనిపోతూ కూడా నేత్రదానం చేసి చిరంజీవులు కావాలని కోరారు. నేత్ర దానం కొరకు నేత్ర బ్యాంక్ 98499 03116, 96406 92299 నంబర్ లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డి ఎం హెచ్ ఓ డా.శాంతి కళా, జిల్లా అంధత్వ సంస్థ డిపిఎం డా.సంధ్య రెడ్డి, ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ హెల్త్ సర్వీసెస్ అధికారి డా. జఫ్రుల్లా, ఆప్తాల్మిక్ ఆఫీసర్ పరమేశ్వర రెడ్డి, ఐ డొనేషన్ కౌన్సిలర్ శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి పంటకు మద్దతు ధర ఇవ్వాలి

మనగళం, కర్నూలు : ఉల్లి పంటకు రూ. 2 వేలు తగ్గకుండా మద్దతు ధర ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కర్నూలు ఉల్లి మార్కెట్ ను నాయకులు పరిశీలించారు. ఉల్లి మార్కెట్లో ధర చూస్తే చాలా ఘోరంగా ఉందని రైతులకు ఏమాత్రం కూడా గిట్టుబాటు ధర కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గోనెగండ్ల ఎమ్మిగనూరు తదితర ప్రాంతాల నుండి వచ్చిన రైతులకు క్వింటాలుకు కేవలం రూ. 500 మాత్రమే ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఎకరాకు సుమారు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని ఈ ధరకు ఎలా న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రూ. 2 వేలకంటే తక్కువ వచ్చిన రైతుకు బోనస్ ప్రకటించిందని, ఆ బోనస్ డబ్బులు కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఆ బోనస్ చెల్లిస్తూ ఈ సంవత్సరం నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉల్లి రైతులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి



మనగళం, కర్నూలు సిటీ : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు లబ్దిదారునికి అందజేశారు. కర్నూలు జిల్లా గోనెగండ్లకి చెందిన ములింటి హంపా రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందారు. ఎంపీ నాగరాజు ని సంప్రదించి సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.41,018 మంజూరు అయ్యాయి. ఈ మేరకు ఎంపీ తన కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ సీఎం సహాయనిధి ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ హిత మట్టి వినాయకులను జిల్లా కలెక్టర్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రసాయనాల తో తయారు చేసే విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి హాని జరుగుతుందన్నారు. అందువల్లప్ర జలు పర్యావరణానికి హాని జరగకుండా మట్టి వినాయకులను పూజించాలని కోరారు. 800 మట్టి వినాయకుల విగ్రహాలను కలెక్టర్ కార్యాలయం లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# కనీస పెన్షన్ నెలకు రూ. 9 వేలు ఇవ్వాలి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట కమిటీ పిలుపు మేరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు రాష్ట్ర నాయకులు కె సుధాకరప్ప, సిహెచ్ సాయి బాబా, జె శంకర్ రావు, కె యాగంటయ్య, తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ పారిశ్రామిక వాడలలో పని చేస్తూ పెన్షన్ పొందుతున్న వారు దేశంలో 75 లక్షల మంది రాష్ట్రంలో లక్ష యాబై వేల మంది ఉన్నారని తెలిపారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులు వృద్ధాప్యంలో అయిన తరువాత వచ్చే పెన్షన్ వేయి రూపాయల లోపు ఉందని, తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. కనీస పెన్షన్ నెలకు రూ. 9 వేలు ఇవ్వాలని, ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని, రైల్వే చార్జీలలో రాయితీలు కల్పించాలని, హయ్యర్ ఆప్షన్ అందరికీ వర్తింపచేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# యురియాను ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంటే రైతులకు ఇంకే చేస్తారని ప్రశ్నించారు.

– మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ





మనగళం, తుగ్గలి మండలం రాంపురం కొట్టాల గ్రామంలో పత్రికా విలేకరుల సమావేశం లో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో రోజులు గడుస్తున్నా యూరియా సమస్య పరిష్కారం కావడం లేదని,యూరియా సరఫరా లేక అన్నదాతలు రోడ్డెక్కి ధర్నా చేస్తున్న పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని రైతుకు అందించాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతుందని కూటమి ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు.యూరియా కోసం రైతులు రోడ్లపై ధర్నా చేస్తున్నారంటే పాలన ఎలా ఉందో తెలుస్తోందని అన్నారు. యురియాను ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంటే రైతులకు ఇంకే చేస్తారని ప్రశ్నించారు. అలాగే అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కూడా అరకొరగా అమలు చేసి చేతులు దులుపుకుంటున్నారని తెలియజేశారు.ఈ పత్రిక సమావేశంలో రాష్ట్ర అనుబంధ సంఘాల నాయకులు, జిల్లా ఉపాధ్యక్షుడు,జెడ్పిటిసి, మండల కన్వీనర్,ఎం మాజీ ఎంపిపి, సర్పంచులు, ఎంపీటీసీలు, మైనారిటీ నాయకులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

అనంతరం,

కొట్టాల గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ మైనారిటీ నాయకులు హుస్సేన్ కుమార్తె నిఖాకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

– లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి
– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మనగళం, కర్నూలు కలెటక్టరేట్ : అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను పెండింగ్ లో లేకుండా ఆడిట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే విధంగా పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, హౌసింగ్ పీడీ ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ ఎత్తివేత దుర్మార్గం

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్రవ్యాప్తంగా సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మొట్టమొదటగా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్లు పెద్ద ఎత్తున పెంచామని ప్రచారం చేసుకుంటూ నేడు పింఛన్లను ఎత్తి వేయాలని చూడడం దుర్మార్గమని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున ప్రతినెల 1వ తేదీ అందరికీ ఇంటికి వెళ్లి పింఛన్ పంచుతున్నామని ప్రచారాలు చేసుకుంటున్నారన్నారు. అయితే నేడు వికలాంగుల పెన్షన్ లో అవకతవకలు ఉన్నాయని, అర్హులైన వికలాంగులను కూడా ఎత్తివేయడం సరైనది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని మానుకోవాలని ఇప్పటికే పింఛన్లు రాక అవస్థలు పడుతున్న వికలాంగులకు పెన్షన్ ఇచ్చేది పోనిచ్చి ఏవేవో కుంటి సాకులు చెప్తూ విధి విధానాలు రూపొందిస్తున్నామని, అర్హులైన వికలాంగుల పెన్షన్లను ఎత్తివేయడం సరైనది కాదన్నారు. తొలగించిన వికలాంగుల పింఛన్లను పునరుద్ధించేంతవరకు పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



మనగళం, కర్నూలు సిటీ : ఉల్లి రైతులకు కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాషా డిమాండ్ చేశారు. సోమవారం కర్నూల్ మార్కెట్ యార్డును సందర్శించి ఉల్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలు అవుతుందని, గిట్టుబాటు ధర కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారని, ఉల్లి రైతులకు క్వింటాలుకు రూ. 400 అంటున్నారని, కనీసం రెండు వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో సెక్రెటరీ, డైరెక్టర్లను కలిసి రైతుల పరిస్థితి గురించి వివరించారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, ఐ ఎన్ టియూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఈ లాజరస్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, వార్డు ఇన్చార్జి ఎన్ సుంకన్న మొదలగువారు పాల్గొన్నారు.

# కర్నూలు డీఈఓ విద్యార్హతపై స్పష్టతనివ్వాలి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కర్నూలు నగర శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి పై ఉన్నటువంటి విద్యార్హతపై స్పష్టత కోరుతూ జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషాకు నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. డీఈఓ శ్యామలపాల్ పై ఉన్నటువంటి బీఈడీ విద్యా అర్హతపై స్పష్టత కోరుతూ అనేక రోజులుగా ఉన్న అపోహలు తొలగించడం కోసం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆదేశించినటువంటి విచారణను త్వరితగతన బహిర్గతం చేయాలని నాయకులు కోరారు. జిల్లాలో ఉన్నటువంటి విద్యా వ్యవస్థ పై గౌరవాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ కర్నూలు విభాగ కన్వీనర్ గేటు ఎర్రి స్వామి, నాయకులు లోకేష్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు...
# మహేష్ నాయుడు

**...బలం...అగ్రవర్ణాలతో..అంట..కాగడం..వారితో..**
**వంచించబడడమే..బలహీనత...**
**...జెండా..ఏదైనా...సామాజిక**
**న్యాయమే...తన...అజెండా...**
**...రాష్ట్ర స్థాయి నేతైనా...నిరాడంబరుడే...**
**...ఆక్రమార్కుల...పాలిట...సింహ స్వప్నమే..**



- సామాన్య మధ్య తరగతి కుటుంబాన..జన్మించాడు
- వ్యవసాయ నేపధ్యమున్న..ఇంట..పెరిగాడు
- పెద్దల నుంచి నైతిక విలువలను,ఆదర్శ భావాలను.. పుణికి పుచ్చుకున్నాడు
- బాల్యం నుంచి వామపక్ష భావజాలం...తనలో..మెండు
- ఉన్నత విద్యలను..అభ్యసించాడు
- సామాజిక న్యాయం.. అందరికీ అందేలా చూడాలని..అహరహం..తపించాడు
- తనలోని తెగువ..అగ్రవర్ణాల...ఆగ్రహానికి...గురి చేసింది
- గ్రామ బహిష్కరణకు గురై, ఫ్యాక్షన్ వెతలను..అనుభవించేలా..చేసింది
- అయినా..వెరువలేదు, వెనుకంజేయనూ..లేదు
- పోరాడి,గెలిచాడు
- రాష్ట్ర స్థాయి నేత..కాగలిగాడు
- ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రక్షాళనకు..నడుం కట్టాడు
- ఎంతగా..తానెదిగినా..ఒదిగిన...నేతయ్యాడు
- పార్టీ అధిష్టానం ఆదేశాలే..శిరోధార్యమంటోన్న..వీర విధేయుడు
- పార్టీ బలోపేతానికి,పటిష్టతకు..శ్రమిస్తోన్న...శ్రామికుడు
- సమాజ చైతన్యానికి శ్రమించాలని యువతకు సూచిస్తున్న..మార్గదర్శి
- సామాజిక న్యాయమందరికీ అందేలా చూడడమే తన జీవితాశయమంటోన్న... మనసున్న..మానవతావాది

...నిగర్వి, స్నేహశీలి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్...తలముడిపి మహేష్ నాయుడు...జీవిత విజయ ప్రస్థానమిది...

(యస్.బి.నందకిషోర్, సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ నెంబర్స్ : 80087 88416, 94900 19196)

(మన గళం,కర్నూలు) : ”...వామపక్ష భావాలున్న..ఆ..యువకుడు...సమాజ హితానికి తానేం చేయాలని...యోచించాడు..సుధీర్ఘ మేధోమధనం అనంతరమే..తనకు...సమాజమేమిచ్చిందని కాకుండా, తాను సమాజానికేమివ్వాలని..గ్రహించగలిగాడు. ఆ దిశగా ప్రజా హితాన్ని కాంక్షించి..ముందుకు సాగిన..ఇదే క్రమంలో స్వగ్రామాన అగ్రవర్ణాల ఆగడాలను...గొంతెత్తి ప్రశ్నించాడు. సామాజిక సమస్యల పరిష్కారానికి...కొన్ని వందల గొంతుకై..నిలిచాడు. ఇదే..తాను చేసిన..తప్పయింది. అగ్రవర్ణ నేతల...అహంకారాన్ని..ఎదురించి, వారి ఆగ్రహాన్ని..తాను..చవి చూడాల్సిన దుస్థతికి..చేరువ చేసింది. దీంతో..పట్టుమని రెండు పదుల వయస్సైనా దాటనంతనే..తాను గ్రామ బహిష్కరణకు గురయ్యాడు. అయినవారందరికీ దూరమై, ఉన్న ఊరికి, కన్న వారికి..సుదూరంగా..ఎప్పుడు, ఎటు వైపు నుంచి, ఎవరు, ఏ విధంగా తనపై దాడి చేస్తారో..అని నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన దుర్భర, దురవస్థను..ఎదుర్కొన్నాడు. అయినా..సామాజిక న్యాయాన్ని కోరుతూ...తాను సాగిన బాటలో..తానెవ్వరికీ వెరువలేదు..వెనుకంజేయనూ..లేదు..తనలోని...ఆ ముక్కుసూటితనం,తెగువ, ఆ పోరాటపటిమలే..తనకు..ఏకంగా..రాష్ట్ర స్థాయి ప్రాచుర్యాన్నిచ్చి, ఏకంగా...ఓ..మంచి నామినేటెడ్ పదవే ఎదురొచ్చి, స్వాగతించి, వరించేలా చేసింది. ఆ..నాయకుడే...తలముడిపి మహేష్ నాయుడు. తన జీవిత విజయ ప్రస్థానంలోని పలు విశేషాల సమాహారం..మన గళం..పాఠకులకు..ప్రత్యేకం...“

స్వగతం :

పూర్తి పేరు : తలముడిపి మహేష్ నాయుడు

తల్లి,దండ్రులు : వెంకట లక్ష్మమ్మ,చిన్నస్వామి దంపతులు

స్వస్థలం : ముచ్చుమర్రి మజారా..వనములపాడు గ్రామం

పుట్టిన తేదీ : 01.07.1979

కుటుంబ నేపధ్యం : దారిద్ర్య రేఖకు దిగువనున్న సాధారణ మధ్యతరగతి కుటుంబం వారిది. వారికి 6 ఎకరాల వ్యవసాయ క్షేత్రముంది. మొత్తం తమ తల్లి,దండ్రులకు ఉన్న నలుగురు సంతానంలో తాను రెండోవాడిగ జన్మించారాయన.

కుటుంబం : వారికి 2016లో వివాహమైంది. తన జీవిత సహధర్మచారిణి పేరు ఇందిర, తాను కర్నూలు మండలం రేమట గ్రామ వీఆర్వోగా విధులు నిర్వర్తిస్తూ,కుటుంబ బాధ్యతల నిర్వర్తణలో తగిన రీతిన సహాయ,సహకారాలను తన భర్తకు అందజేస్తున్నారు. ఆ దంపతులకు ఇద్దరు సంతానం. వారి పెద్దమ్మాయి పేరు నవిష్క, తాను ఎల్.కె.జి.చదువుతున్నారు. వారి రెండో అబ్బాయి పేరు అధర్వ్.

విద్యాభ్యాసం : తమ స్వగ్రామమైన ముచ్చుమర్రిలో తాను 5వ తరగతి దాకా చదివారు. 6,7,.8వ తరగతులు కొణిదెల గ్రామంలో, 9,10వ తరగతులు కర్నూలు నగరంలోని బి.క్యాంప్ బాయ్స్ హైస్కూల్ లో చదివారు. ఇంటర్ దూపాడులోని శాంతినికేతన్ కళాశాలలో, డిగ్రి కోర్సును కర్నూలు నగరంలోని బి.క్యాంప్ ఫర్ మెన్ కాలేజీలో చదివారు.

ఆపై, యం.సి.ఏ.కోర్సులో చేరినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ కోర్సను డిస్కంటిన్యూ చేయాల్సి వచ్చింది.

విద్యార్థి దశ నుంచీ..నాయకుడే : తనలో చిన్ననాటి నుంచి నాయకత్వ లక్షణాలు మెండుగా ఉండేవి. దీంతో తాను ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడుగ,కర్నూలు నగర కార్యదర్శిగా,రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. అంతే కాకుండా సెల్ఫ్ ఫండింగ్ కోర్సులకు రాష్ట్ర కన్వీనర్గా పని చేశారు. ఆపై, శ్రీశైలం నీటి ముంపు బాధితుల నిరుద్యోగ సంఘానికి కన్వీనర్ గానూ పని చేశారు. తానెందులో పని చేసినా, పదుగురికి మంచి చేసే కార్యక్రమాలను కొనసాగిస్తూ, బాధితుల సమస్యల పరిష్కారానికి అహరహం శ్రమిస్తూ,ఎందరెందరి మన్ననలను తాను అందుకోగలిగారు.

ఫ్యాక్షన్ వెతలు స్వయానా అనుభవించిన..నేత : తాను ముచ్చుమర్రిలో అగ్ర వర్ణ నేతలతో తిరిగారు. రేషన్ డీలర్ గానూ ఆయన వ్యవహరించారు. ఆపై, 2014లో కాంగ్రెస్ పార్టీలో చేరి, అప్పటి నాయకురాలు గౌరు



చరిత వర్గంలో రాజకీయాల్లో కొనసాగారు. ఇదే క్రమంలో ప్రముఖ నేత బైరెడ్డి కుటుంబంతో విబేధించి, ఫ్యాక్షన్ వెతలను స్వయంగా చవి చూశారు. ఆ ఫ్యాక్షన్ వెతలెలాంటివంటే..ఆయన గ్రామ బహిష్కరణకు గురయ్యారు. తమ పొలాల్లో చేతికొచ్చిన పంట కోసేందుకు కనీసం కూలీలైనా రానివ్వని దుస్థితిని ఎదుర్కొన్నారు. తమ డీలర్ షాపులో పని చేసేందుకు హమాలీలు రాని దురవస్థను చూశారు. తాగునీరైనా అంది రానివ్వని పరిస్థితులను చూశారు. అయినా అన్నింటికి ఎదురొడ్డి ఏకంగా హైకోర్టు అనుమతితో పంట కోయాల్సిన పరిస్థితిని ఎదుర్కొన్నారు.



ప్రత్యక్ష..రాజకీయ రంగ ప్రవేశం : తాను ఫ్యాక్షన్ రక్కసి కరువు కోరలకు చిక్కి సుధీర్ఘ కాలం పాటు విలవిలలాడినా..తానెవ్వరికీ వెరువలేదు. వెనుకంజేయనూ...లేదు. 2006లో పగిద్యాల జడ్పీటీసీ మెంబర్ గా ఇండిపెండెంట్ గా నామినేషన్ వేసి, ఎన్నికల బరిలో నిలిచి, ఓటమి పాలయ్యారు. అయితే...జడ్పీటీసీ ఎన్నికల్లో తాను ఓడిపోయినా...ముచ్చుమర్రి అనే గ్రామంలో స్వేచ్ఛాపూరిత వాతావరణంలో తొలిసారిగ ఎన్నికలు జరిగేలా చేయగలిగారు. అంతే కాకుండా... ముచ్చుమర్రిలో 2526 భోగస్ ఓట్లను తొలగించేలా పెద్ద ఉద్యమమే చేసి, ఆ దిశగా విజయం సాధించారు. దీంతో పాటు మరో 600ల ఓట్లు సుమోటో కింద యంత్రాంగమే తొలగించేలా చూడగలిగారు. 2009 ఎన్నికల్లో నేత లబ్బి వెంకటస్వామి విజయానికి ఆ 600ల ఓట్లే కీలకమయ్యాయి. అప్పట్లో ఓ జిల్లా స్థాయి అధికారి తనను పిలిచి, ఈ 600ల ఓట్ల విషయాన్ని పట్టించుకోకు, నీకు జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వఉద్యోగమిస్తానని చెప్పినా...అందుకు సమ్మతించక, తానో ప్రజాస్వామ్యవాదినని చాటి చెప్పిన...ఘన చరితుడాయన. ఆనక, 2007లో డిసిసి కార్యదర్శిగా నియమితులయ్యారు. 2009లో వైసిపిలో చేరి, 2 వేల మంది విద్యార్థులతో ఫీజు పోరు బాట పట్టారు. ఇదే క్రమంలో వైకాపా అధినేత జగన్ రాయలసీమ యూనివర్శటీలోని పి.జి.స్కాలర్స్ తో సర్వే చేయించమని తనకు చెప్పారు. ఆపై అదే పార్టీలో యూత్ వింగ్ స్టేట్ కో కన్వీనర్ గా నియమితులయ్యారు. 2009లో తనను తన స్వగ్రామమైన ముచ్చుమర్రికి రానివ్వలేదని ఎమ్పీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి, 7,300ల పై చిలుకు ఓట్లతో తన సత్తా చాటారు. 2014లో తెదేపాలో చేరి, నేత మాండ్ర వర్గంలో చేరారు. మళ్లీ 2024 ఎన్నికల్లో ఆయనకు దూరమై,సొంతంగా యువగళంలో నేత నారా లోకేష్ ని ఆకర్షించగలిగారు. అంతకు ముందు తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరిగా చేశారు.



2024 ఎన్నికల్లో తన స్నేహితుడు కాకరవాడ వెంకటస్వామికి టిక్కెట్ రాని నేపధ్యంలో నేతలతో విబేధించారు. తానెక్కడ పని చేసినా, ఎవ్వరికి లొంగని తత్వం తనదని..చెప్పకనే చెప్పగలిగిన నేత..తాను.

రుచి-అభిరుచి : తాను మాంసాహార ప్రియుడు. అయితే ఎక్కువగా సాత్వికాహారాన్ని తీసుకునేందుకే మక్కువ చూపుతాడాయన. ఇక..అభిరుచులంటే...నిరంతరం అవసరార్థుల,బాధితుల సమస్యల పరిష్కారంలో ముందుంటూ, ఆ,యా సమస్యల పరిష్కారానికి శ్రమిస్తూ, ముందుకు సాగడమే.

బెస్ట్ ఫ్రెండ్స్ : అందరితోనూ తాను కలుపుగోలుగా ఉంటారు. ఈ నేపధ్యంలో తనకు అందరూ హితులే,సన్నిహితులే.

సినిమాలు : గతంలో చూసేవారు. అయితే...అవీ సైతం సందేశాత్మక చిత్రాలు,దేశభక్తి చిత్రాలే.

న(మె)చ్చిన..నాయకులు : చెగువేరా, సమాజ హితానికి పాటుపడే నాయకులెవరైనా తాను నచ్చిన, తాను మెచ్చిన నాయకులే.

బాధ-ఆనందం : తన జీవితంలో వెతలే అధికం. చెప్పరాని, చెప్ప వీలు కాని బాధలను ఎన్నెన్నో అనుభవించాడాయన. గ్రామ బహిష్కరణకు గురైనప్పుడు, ఫ్యాక్షన్ రక్కసి కరకు కోరలకు గురైనప్పుడు ఎవరు, ఎప్పుడు, ఎటు వైపు నుంచి వచ్చి ఎక్కడ చంపుతారోననే భయాందోళనలతో అనునిత్యం క్షణమొక యుగంగా తన వారికి దూరంగా ఉంటూ..బతికాడాయన. ఇక ఆనందించిన సందర్భమంటే..తన సోదరికి అటవీ శాఖ లో బీట్ ఆఫీసర్ గా ఉద్యోగం



వచ్చినప్పుడు..తానెంతగనో సంతోషించారు.

స్ఫూర్తి-ఆదర్శం : చెగువేరా, మంత్రి నారా లోకేష్

ఆగడాలకు..అడ్డుకట్ట : ప్రజా పంపిణీ వ్యవస్థలో అత్యంత కీలకమైన రేషన్ పంపిణీ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని గ్రహించిన తాను ఆ..ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని సంకల్పించాడు. పౌర సరఫరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా తనకు పార్టీ అధిష్టానం అందించిన అవకాశాన్ని సమర్థవంతంగా,



సద్వినియోగం చేసుకోవాలని యోచించి, రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కుల పాలిట సింహ స్వప్నమై..రేషన్ బియ్యాన్ని అక్రమంగా దాచి ఉంచిన గోదాములను గుర్తించి, తనిఖీ చేసి, పోలీసు

5





మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## ఎంబీబీఎస్ మొదటి విడత కేటాయింపులో ఎక్సెల్ విద్యార్థుల ప్రభంజనం




మనగళం, కర్నూలు సిటీ : ఎంబీబీఎస్ మొదటి విడతలో 16 మంది విద్యార్థులు సీట్లు సాధించి ప్రభంజనం సృష్టించారు ఎక్సెల్ అకాడమీ డైరెక్టర్స్ టి. చంద్ర శేఖర్, టి. గోపినాథ్, టి. రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థలను సోమవారం వారు అభినందించారు. కార్యక్రమంలో అకాడమీ హెడ్స్ బి.యస్.కన్న, సి. యస్. కన్న, ఈ. యస్. భోగేంద్రనాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.రాజేష్ మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు మండల కేంద్రంలోని రసాయనిక ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారిని పి.ఎల్. వరలక్ష్మి



మన గళం కోడుమూరు: కోడుమూరు మండల కేంద్రంలోని రసాయనిక ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారిని పి.ఎల్. వరలక్ష్మి మరియు మండల వ్యవసాయ అధికారులు కోడుమూరు గూడూరు వారు యూరియా స్టాకులను పరిశీలించడం కోసం విజయలక్ష్మి ఫర్టిలైజర్స్ మరియు ఉరుకుంద రైతు డిపోలలో తనిఖీలు చేయగా విజయలక్ష్మి ఫర్టిలైజర్స్ నందు యూరియా నిలువలు మరియు ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ సరిగా ఉండడంతో వారి దుకాణంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు తెలియజేశారు ఉరుకుందా రైతు డిపో నందు ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ కు ఫిజికల్ బ్యాలెన్స్ కు తేడా ఉండడంతో స్టాప్ సేల్ అనగా అమ్మకాల నిలుపుదల చేసి యూరియాకు డిఏపికి ఇవ్వడం జరిగినది 27 మెట్రో టన్నులు దాదాపు 600 బస్తాలకు అమ్మకాల నిలుపుదల చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు దీనితో పాటుగా డి ఏ పి 70 బస్తాలు అనగా 3.5 మెట్రిక్ టన్నులు అమ్మకాలు నిలుపుదల చేశారు అలాగే ఉరుకుందా రైతు డిపో నందు స్టాక్ బోర్డు ప్రైస్ బోర్డు పొందపరచకుండా ఉంచుతూ బిల్స్ లో రైతుల సంతకాలు లేనందున జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాలతో కర్నూలు ఏ డి ఏ ఉరుకుందా రైతు డిపోకు శోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగినది. ఈ షోకాస్ నోటీస్ వారు మూడు పని దినంలో ఎందువలన అలాగే చేయడం జరిగినదో రిప్లై ఇచ్చిన తర్వాత వారి రిప్లై ఆధారంగా వారి మీద చర్యలు తీసుకుంటామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు విజయలక్ష్మి ఫర్టిలైజర్స్ యజమాని ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు ఉరుకుంద రైతు డిపో యజమాని శ్రీరాములు పాల్గొన్నారు

## నాణ్యత మేరకు ధరకు నమోదు చేయండి



మనగళం, కర్నూలు సిటీ : మార్కెట్ యార్డు కార్యదర్శి ఆర్.జయలక్ష్మీ అధ్యక్షతన మార్కెట్ యార్డులో సోమవారం ఉల్లిగడ్డల వ్యాపారస్థులతో నిర్వహించిన సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యాపారస్థులతో జేసీ చర్చించారు. యార్డుకు వచ్చు మొత్తం ఉల్లిగడ్డలను ఏరోజుకు ఆరోజు కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే నాణ్యత మేరకు ధరలను నమోదు చేయాలని ఆదేశించారు. అలాగేయార్డుకు వచ్చు సరుకు పరిమాణం మేరకు రెండు సార్లు టెండరు నిర్వహించాలని కార్యదర్శిని జేసీ ఆదేశించారు. అవసరమైతే రైతుబజార్ల ద్వారా ఉల్లిగడ్డలను అమ్మించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నాడు నేడు కింద నిర్మాణంలో ఆగిపోయిన ఉర్దూ స్కూల్ భవనాన్ని పూర్తి చేయాలని వినతి పత్రాన్ని అందజేసిన సిపిఎం నేతలు



మన గళం కోడుమూరు: సూపర్ సిక్స్ పథకంలో భాగంగా కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో కోడుమూరులో నిర్మాణం పూర్తి చేసుకున్న చేనేత భవన్ ను ప్రారంభించాలని అలాగే గత ప్రభుత్వంలో నాడు నేడు కింద నిర్మాణంలో ఆగిపోయిన ఉర్దూ స్కూల్ భవనాన్ని పూర్తి చేయాలని కోడుమూరు పాత బస్టాండ్ నందు రెండు పక్కల బస్సు సెంటర్లు నిర్మించాలని అలాగే మూతపడిన మహిళా మార్ట్ విచారణ జరిపించి పొదుపు మహిళలు పెట్టిన షేర్ దనం. తిరిగి ప్రతి మహిళకు అందించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి గారికి సిపిఎం పార్టీ నాయకులు గఫూర్ మియ కే రాజు జిపి వీరన్న కే లక్ష్మన్న కే బుడ్డప్ప గార్లు వినతి పత్రం సమర్పించడం జరిగింది

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

మనగళం, కర్నూలు సిటీ : గ్రామాల్లో సమస్యలు పరిష్కారం చేయకపోతే కలెక్టర్ ఆఫీస్ దిగ్బంధం చేస్తామని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కర్నూలు మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు మండల కార్యదర్శి ప్రకాష్ అధ్యక్షతన ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. గత ఎనిమిది నెలల నుండి కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో వీధిలైట్లు వేయించాలని, మురుగునీటి సమస్య పరిష్కరించాలని విన్నవిస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని విమర్శించారు. ఇలాంటి అనేక సమస్యలు గ్రామంలో ఉన్నాయని, ఇప్పటికీ స్పందించకుంటే కలెక్టర్ ఆఫీస్ దిగ్బంధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు హరికిషన్ రెడ్డి, విశ్వనాథ్, గోవర్ధన్, హరి, రఘువరన్, కిరణ్, శీను, శివ, రవి, నవీన్ హరిబాబు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ విగ్రహం ఏర్పాటు చేయాలి



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరం లో దివంగత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాన్ని నరసింహారెడ్డి నగర్ రైల్వే స్టేషన్ కూడలి లో బాలల దినోత్సవం లోగా ఏర్పాటు చేయించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు ఐఎన్ టీయూసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రానికి తొలి రాజధానిగా కర్నూలు నిర్ణయించబడినప్పుడు నెహ్రూ ఇక్కడికి విచ్చేసి రాష్ట్ర అభివృద్ధికి పునాది వేశారని నాయకులు గుర్తు చేశారు. ఆ సమయంలో ఆయన ప్రసంగాలు ప్రజలకు స్ఫూర్తిని ఇచ్చాయన్నారు. అలాంటి మహనీయుడి విగ్రహం కర్నూలులో లేకపోవడం విచారకరమని, అధికారులు స్పందించి బాలల దినోత్సవం లోపు నెహ్రూ విగ్రహం ఏర్పాటు చేయించాలని నాయకులు కోరారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బతుకన్నా, రేపల్లె ప్రతాప్, అనంత రాజేంద్ర ప్రసాద్, అమరేందర్ రెడ్డి, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

తరువాయి భాగాము

# అందరివాడు... మహేష్ నాయుడు







తనిఖీ చేశాడు. 1200ల చిల్లర రేషన్ బ్యాగులు మాయమైన విషయాన్ని తేటతెల్లం చేశాడు. ఆదోనిలో మరో గోదాములో 1600ల రేషన్ బియ్యం బ్యాగులను గుర్తిస్తే, ఉదయానికి 170 బ్యాగుల బియ్యం మాయమైన వైనాన్ని పోలీసు శాఖకు వివరించాడు. పాణ్యంలో మరో గోదాములో 900ల బ్యాగులను పట్టుకున్నారు. నందికోట్కూరు ఎంఎల్ఎస్ పాయింట్లో ఓ అధికారి దోపిడీపై నిఘా పెట్టి తనిఖీ చేసి, దాదాపుగా 914బ్యాగులు మాయమైన విషయాన్ని అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థకు తూట్లు పొడిచే అక్రమార్కుల..ఆట కట్టించే దిశగా తాను పని చేస్తూ...తనకు పార్టీ అధిష్టానం అందజేసిన పదవికే వన్నె తెచ్చే తీరుగ వ్యవహరిస్తున్న తాను..తెదేపా అధిష్టానానికి..ఓ..వీర విధేయుడు.

నిజవాది : ప్రస్తుత రాజకీయాలన్నీ పూర్తిగా స్వార్థపూరితమై పోయాయని, డబ్బుతో కూడుకున్న రాజకీయాలకే ప్రాధాన్యం కొనసాగుతోందని ప్రశ్నిస్తే..అది అందరికి తెలిసిన, ఎవ్వరూ కాదనలేని బహిరంగ రహస్యమేనంటారాయన. ఏ రాజకీయ పార్టీ అయినా ధనబలమున్న నేతలకే





ప్రాధాన్యమిస్తాయంటాడాయన. సాక్షాత్తూ జాతిపిత మహాత్మాగాంధీ వచ్చి ఎన్నికల బరిలో నిలిచినా..విజేత కాలేడన్నది వాస్తవమేనంటోన్న..తాను..ఓ సత్యవాది.


యువతకు..సందేశం : సమాజ హితానికి నేటి ఆధునిక యువత శ్రమించాలి. వ్యసనాలను విడనాడి, స్థిరమైన లక్ష్యాలను నిర్ణయించకుని, వాటి సాధనకు కష్టపడి, జీవితాన స్థిరపడి, తమ వంతుగ సామాజిక చైతన్యానికి పాటుపడాలని యువతకు సూచిస్తున్న..తాను..ఓ మార్గదర్శి.



నిరంతర..సేవకుడు :తనను కర్నూలు నగరంలోని నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలోని జొహరాపురం రోడ్ లో ఉన్న తన నివాసంలో అవసరార్థులు, బాధితులెవరైనా నేరుగా కలవవచ్చంటారాయన. అలా వీలు కాని పక్షంలో తన మొబైల్ నెంబర్ : 77999 99936లో నైనా అర్ధరాత్రి, అపరాత్రి అయినా..ఫోన్ చేస్తే వారి సమస్యల పరిష్కారానికి తాను స్పందిస్తానంటున్న తాను...ఓ ప్రజా హితైషి.

జీవితాశయం : ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో అన్ని కులాలకు అన్ని రంగాల్లో సమ ప్రాతినిధ్యం రావాలి. అంటే..సామాజిక న్యాయం సిద్ధించాలి. కేవలం కొన్ని అగ్ర వర్ణాల ఆధిపత్యాన్ని అరికట్టగలగాలి..అదే తన జీవితాశయమంటోన్న తానో...మనసున్న..మానవతావాది.

## కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు నంద్యాల జిల్లాకు కోట్ల విజయభాస్కర్ రెడ్డి పేరు పెట్టాలని వినతి



మన గళండోన్ ఆర్డిఓ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు డోన్ ఆర్ డి ఓ నరసింహులు గారికి నంద్యాల జిల్లాకు కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారి పేరు కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరును ఏర్పాటు చేయాలని డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏ ఈ నాగరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రానికి ఆదర్శవంతమైన ముఖ్యమంత్రిల జాబితాలో దామోదరం సంజీవయ్య కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆదర్శ ముఖ్యమంత్రులని ముఠా కక్షలు లేని మచ్చలేని నాయకులని ప్రస్తుతం రాష్ట్రంలో జిల్లాల పెంపు కార్యక్రమం జరుగుతుంది కనుక కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు నంద్యాలకు కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారి పేరును ఏర్పాటు చేయాలని గత ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు నందమూరి తారకరామారావు పేరు ఏర్పాటు చేయడము ప్రశంసనీయమని అదే విధంగా కొత్తగా ఏర్పాటు చేయుచున్నందువలన కర్నూలు ఉమ్మడి జిల్లాలకు వారి పేర్లను పెడితే రాయలసీమకు సామాజిక న్యాయం జరిపినట్లు అవుతుందని పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఇద్దరు మాజీ ముఖ్యమంత్రిల పేర్లను సిఫారసు చేయాలని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం డోన్ మండల అధ్యక్షులు తెలుగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# కూటమి పాలన సూపర్ హిట్





మనగళం, పత్తికొండ : ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా అమలుచేసిన కూటమి ప్రభుత్వం పాలన సూపర్ హిట్ అయిందని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణంలో సూపర్ సిక్స్ – సూపర్ హిట్ కార్యక్రమంలో ప్రభుత్వానికి మద్దతుగా పెద్ద ఎత్తున మహిళల స్థానిక టిటిడి కళ్యాణ మండపం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపుగా ఎనిమిది వేల మంది మహిళలు ర్యాలీలో పాల్గొని శ్రీ శక్తి సత్త ను చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళ సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో మహిళలతోపాటు అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. మహిళల కోసం కూటమి ప్రభుత్వం ఏడాదికి మూడు సిలిండర్లు, బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి చేకూర్చిన ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు. రాష్ట్రంలో మహిళలు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునారు. త్వరలోనే 18 సంవత్సరాల నిండిన ప్రతి స్త్రీకి ఆడబిడ్డ నిధి నుండి నెలకు 1,500 రూపాయలు అందజేసి సూపర్ సిక్స్ సూపర్ హిట్ అవుతుందన్నారు. సైకో జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు భ్రస్టు పట్టాయని, కూటమి పాలన వచ్చిన తర్వాతనే ఆర్థిక పరిస్థితిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ సామర్థ్యంతో మెరుగు పరిచి ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమృద్ధిగా యూరియా నిల్వలు

**– అవసరం మేరకు యూరియా వాడాలి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మనగళం, నంద్యాల: జిల్లాలో రైతుల పంట పొలాల వినియోగార్థం యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని అవసరం మేరకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో యూరియా నిల్వలు, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల అవసరం మేరకు 40,363 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. యూరియా నిల్వల పర్యవేక్షణ కోసం జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు, తహసీల్దార్లు ఆధ్వర్యంలో టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సదరు సిబ్బంది రైతు సేవా కేంద్రాలు, ఫెర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేసి ప్రతి రోజూ రిపోర్టు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం రూ.2267/- విలువ చేసే యూరియాను రైతుల శ్రేయస్సు కోసం సబ్సిడీ రూపంలో రెండు వేల రూపాయలు తగ్గించి కేవలం రూ.267/- కు అందజేయడం జరుగుతోందన్నారు. యూరియా నిల్వలు జిల్లాకు వచ్చిన వెంటనే నమోదు చేయడంతో పాటు అమ్మకాలు జరిపిన వెంటనే రైతులలో ఈ-పాస్ యంత్రంలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అదే విధంగా ఐఎఫ్ఎంఎస్ సైట్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయడం ద్వారా జిల్లాకు అవసరం మేరకు నిల్వలు రావడం జరుగుతోందన్నారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కు సంబంధించి శాఖల వారీగా నెల వారీగా, త్రైమాసికంగా, సంవత్సర వారీగా పెండింగ్ ఉన్న నివేదికలను సంబంధిత శాఖల ఈరోజు సాయంత్రంలోగా అప్లోడ్ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛత అవార్డులకు సంబంధించి జిల్లా పరిధిలో ఉత్తమంగా నిర్వహిస్తున్న కార్యాలయాలను ఎంపిక చేసి 55 స్వచ్ఛ అవార్డులను ఇవ్వడం జరుగుతుందని, అదే విధంగా రాష్ట్రంలో ఇచ్చే అవార్డులకు కూడా సిఫార్సు చేయడం జరుగుతోందన్నారు. స్వచ్ఛ అవార్డులకు సంబంధించి ఎంపికైన వారికి చెకింగ్ చేయడంతో పాటు అక్టోబరు 2వ తేదీన అవార్డులు ఇవ్వడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు సిహెచ్ సాయి బాబా,బాలపీరా సుధాకరప్ప డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేదికలో కలెక్టర్ రంజిత్ బాషాకు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్మికులు ఏడు మంది వాటర్ లైన్ మెన్లు 5 మంది అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని అన్నారు. రూ. 6 వేలు వేతనం తీసుకుంటూ చాలీచాలని బ్రతుకు బ్రతుకుతూ ఆరోగ్యాలను పణంగా పెట్టి పనిచేస్తున్నా నెలలు తరబడి వేతనాలు పెండింగ్ పెట్టడం దారుణం అన్నారు. ఒక్కొక్క కార్మికుడికి ఏడు నెలలు మో దులుకుని 15 నెలల వరకు పెండింగి వేతనాలు పెడితే కుటుంబాలు ఎలా గడవాలని ప్రశ్నించారు. వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని పెండింగ్ వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు తిమ్మప్ప రాముడు రంగన్న ఈమద్దిలేటి నాగన్న పెద్ద దీవెన్న మద్దిలేటి చిన్నదివన్న పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేస్తాం



– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

మనగళం, కర్నూలు క్రైం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వినతులు సమర్పించిన బాధితులందరికీ న్యాయం చేస్తామని ఎస్పీ తెలిపారు. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించిన ఎస్పీ బాధితులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేశారు

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నందికొట్కూరు కు చెందిన తస్లీమా, కర్నూలుకు చెందిన సాధిక్ కలిసి 6 మంది నుండి రూ. 30 లక్షలు తీసుకొని మోసం చేశారని న్యాయం చేయాలని కర్నూలుకు చెందిన దివ్యాంగుడైన మురళీమోహన్ ఫిర్యాదు చేశారు. కర్నూలు ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో మా కుమారుడికి కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని లక్ష్మణ్ బాబు, సూర్య మాధవ రావులు కలిసి రూ. 6 లక్షల 50 వేలు తీసుకుని మోసం చేశారని కర్నూలు, వెంకటరమణ కాలనికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. నాకు కళ్ళు కనబడవు, భార్య చనిపోయింది. సంతానం లేదు. ఇదే అదునుగా చూసి కంటి ఆపరేషన్ చేయిస్తామని నమ్మించి, రిజిష్టర్ ఆఫీస్ కు తీసుకెళ్ళి నా ఆస్తి రాయించుకుని నా తమ్ముని భార్య అరుణ మోసం చేసిందని మద్దికెర గ్రామానికి చెందిన వెంకటేష్ ఫిర్యాదు చేశారు. తనపై దాడి చేశారని, బంగారం , డబ్బులు తీసుకున్నారని, న్యాయం చేయాలని బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. మా కుమారుడు చనిపోయాడని, కొంత మంది కలిసి మా 20 ఎకరాల ఆస్తిని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని చిప్పగిరి మండలం, బంటన్ హాల్ గ్రామానికి చెందిన నారాయణమ్మ ఫిర్యాదు చేశారు. ఫోర్జరి సంతకాలతో అగ్రిమెంట్ చేయించుకున్నట్లు నమ్మించి మోసం చేస్తున్నారని ఆరోపించారు. నాకు జీవనాధరం లేదు. కుమారులు, కోడలు కలిసి ఉన్న ఆస్తి మొత్తాన్ని వారి పేరు మీద రాసి ఇవ్వాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మిగనూరుకు చెందిన ఈరమ్మ ఫిర్యాదు చేశారు. మా ఇంటి దగ్గర నడవడానికి రస్తా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకొని రామళ్ళకోట గ్రామానికి చెందిన తిరుపతమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

# రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి





మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రజకులు చాకిరేవు ధర్నా నిర్వహించారు. జిల్లా ట్రెజరర్ సీహెచ్ శ్రీనివాసులు ఓల్డ్ సిటీ కార్యదర్శి సి జయమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సి. గురుశేఖర్, కర్నూల్ సిటీ కార్యదర్శి సి. శేషాద్రి, మహిళా నాయకురాలు ఈ ఎల్ ఎస్ రత్తమ్మ మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయినప్పటికీ సామాజిక సేవ వృత్తిలో ఉన్న రజకులపై నేటికీ దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు కొనసాగడం దురదృష్టకరం అన్నారు. సమాజంలో అగ్రవర్ణాలకు చెందిన వారి నుండి రజకులు అంటరానితనం, కులవ్యక్షతకు గురవుతూనే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రమకు తగిన వేతనం అడగడం కూడా నేరంగా భావిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. అగ్రవర్ణాల పెత్తందారి చర్యలకు పాలు పడుతూ రజకులను శ్రమ దోపిడీ చేస్తున్నారు. 2024 సాధరన ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో రజకులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలని డిమాండ్ చేశారు. రజక కార్పొరేషన్ కు రూ. 100 కోట్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి ఐదువేల పెన్షన్ మంజూరు చేయాలని, రజకులకు ఎస్సీ, ఎస్టీ తరహాలో సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని,జీవో నెంబర్ 27 ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ధోబి పోస్టులను రజక వృత్తిదారులచే భర్తీ చేయాలి డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ పద్ధతిని రద్దు చేయాలని,విశ్వకర్మ కౌశల్య యోజన పథకం పొందిన లబ్ధిదారులకు తక్షణమే పనిముట్లను పంపిణీ చేయాలని, వడ్డీ లేని రుణం ఇవ్వాలని, అపార్ట్మెంట్ వాచ్మెన్ కం ఇస్త్రీదారులకు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా గుర్తింపు కార్డులు ఇచ్చి కనీస వేతనం రూ. 12 వేలు నిర్ణయించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా ఇంటి దగ్గరే ఇస్త్రీ చేసే వారందరికీ కేటగిరి వన్ కింద మీటర్లు అమర్చి 250 యూనిట్ల ఉచిత విద్యుత్తునివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కర్నూల్ ,న్యూ సిటీ అధ్యక్షుడు సి రాముడు, జిల్లా ఉపాధ్యక్షులు పర్ల సుంకన్న, డాక్టర్ శేఖర్ బాబు, సహకార దర్శులు బెలగల్ బాలు, జిల్లా కమిటీ సభ్యులు సి ఎల్లయ్య రమణ, రేణుక, పుష్ప, రేమట అంజి, పర్ల నాగేంద్ర, బస్తిపాడు చంద్రన్న, బజారి రంగస్వామి, ఈరన్న, నగర నాయకులు మద్దిలేటి, కర్రన్న, చందు, వీరేష్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ కు సహకరించాలి




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూల్లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నదని, యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ కి సహకరించాలని ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జ్ చంద్రయ్య తెలిపారు. సోమవారం ఉదయం ప్రెస్ క్లబ్ కార్యాలయం లో సభ్యత కార్యక్రమం ప్రారంభించారు. మొదటి సభ్యత్వం అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్త తీసుకున్నారు. అనంతరం ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జ్ చంద్రయ్య సభ్యత్వం తీసుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రెస్ క్లబ్ కార్యాలయాలు ఉన్నాయని, కర్నూల్ లో ప్రెస్ క్లబ్ లేకపోవడం లోటుగా ఉండిందని అని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా ప్రత్యేక చొరవ తీసుకొని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి యూనియన్ సభ్యులు ప్రతి మీడియా పాత్రికేయులు ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం తీసుకోవడం ఎంతో అవసరమని , ప్రోత్సాహం సహకారం ఉండాలని ఆయన తెలిపారు. ప్రజా సంఘాలు, సామాన్యులు ఎదుర్కొనే అనేక సమస్యలకు పరిష్కార వేదిక ప్రెస్ క్లబ్ అవుతుందని ఆయన తెలిపారు. సామాన్యులకు ఏదైనా సమస్య వస్తే తమ సమస్యను చెప్పుకోవడానికి వేదిక లేదని రోడ్డుపైన ధర్నా నిరసన చేసుకుంటూ వస్తున్నారని ఆయన తెలిపారు. కానీ ప్రెస్ క్లబ్ ఏర్పాటు ప్రజాసంఘాలకు సామాన్యులకు మధ్యతరగతి వారికి ప్రతి ఒక్కరికి ఒక వేదిక అవుతుందని తాను ఆశిస్తున్నాను అని తెలిపారు. ప్రభుత్వం నుండి కూడా ప్రోత్సహించాలని, సొంత భవనం నిర్మాణానికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్ కార్యాలయంకు బాడిగ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కారణమైందన్నారు. జిల్లా కలెక్టర్ తీసుకున్న ప్రత్యేక చొరవ కర్నూల్ లో ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటుకు కారణమేందన్నారు. త్వరలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం చేయబోతున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ పార్థు, కోశాధికారి భాస్కర్, ప్రెస్ క్లబ్ ఇన్చార్జ్ సత్యనారాయణ, ఫొటోగ్రాఫర్ రాము, వరప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య విభాగాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సోమవారం పెంచికలపాడు నందుగల విశ్వభారతి జనరల్ ఆసుపత్రిలోని మానసిక వికలాంగుల విభాగాన్ని తనిఖీ చేశారు. జడ్జి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో మానసిక వికలాంగుల సంక్షేమం కొరకు, వారికి న్యాయ సహాయం అందించడం కోసం ఎల్ఎఎస్ఎం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం వార్డు నందు గల మానసిక వికలాంగులను కలిసి వారితో మాట్లాడారు. న్యాయపరమైన హక్కుల గురించి వారికి తెలియజేశారు. అనంతరం లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ మనోన్యాయ్ సభ్యులు, వారి ఫోన్ నంబర్లు గల బోర్డు ను ఆవిష్కరించారు. మానసిక వికలాంగుల కు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే బోర్డు నందు గల మెంబెర్స్ ఫోన్ నెంబర్లలో సంప్రదిస్తే న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. వికలాంగుల ఆరోగ్య మరియు సంరక్షణ గురించి అలాగే వారికి అందుతున్న ఆహార, వైద్య సదుపాయాల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విశ్వ భారతి హాస్పిటల్ డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ శివ శంకర్ రెడ్డి, సైక్రియాటిస్ట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సోదర భావంతో పండుగలు నిర్వహించుకోవాలి

- ప్రజలకు వినాయకచవితి పండుగలు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ
- సోషల్ మీడియా వదంతులు నమ్మొద్దు, షేర్ చేయొద్దని సూచన
- సమస్యలుంటే స్థానిక పోలీసుల దృష్టికి తేవాలి






మనగళం, కర్నూలు క్రైం : జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఈ నెల 27 న వినాయక చవితి పండుగ, సెప్టెంబర్ 4 న వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శాంతియుత (పీస్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ముందస్తుగా జిల్లా ప్రజలందరికి వినాయక చవితి పండుగ తెలియజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నగరంలోని వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ముఖ్యమైన వినాయక విగ్రహాల వద్ద తాత్కలిక సీసీ కెమెరాలను అమర్చుకునే విధంగా చూడాలన్నారు. ఖచ్చితంగా రాత్రివేళల్లో విగ్రహాల వద్ద ఒకరు కాపాలా ఉండే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు చూడాలని సూచించారు. సీసీ కెమెరాలతోనే నేర నివారణ సాధ్యమవుతుందన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా అందరూ సహకరించాలని తెలిపారు. ఇబ్బందులు కలిగించరాదని, పోలీసుల నిబంధలు పాటించాలని సూచించారు. కర్నూలు మతసామరస్యానికి స్ఫూర్తిగా నిలిచిందని కుల, మతాలకు అతీతంగా ప్రశాంతమైన వాతావరణంలో కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలన్నారు. పుకార్లు, వదంతలను ప్రచారం చేయకూడదన్నారు, నమ్మవద్దన్నారు. సోషల్ మీడియా, వాట్సప్ గ్రూప్ ల పై జిల్లా పోలీసులు నిఘా ఉంచారన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను పటిష్టం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, పార్థసారధి, విక్రమసింహా, నాగరాజా రావు, తబ్రేజ్, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, మత పెద్దలు ...ప్రభుత్వ ఖాజీ సయ్యద్ అబ్దుల్ సలాం, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్, గోరంట్ల రమణ, మౌలానా అబ్దుల్ ఖదీర్,మిలాద్ కమిటీ అధ్యక్షుడు మౌలానా సయ్యద్ షఫీ భాషా ఖాద్రి, జామియా మసీధు ధర్మకర్త భాసు మియా, టీడీపీ మైనారిటీ లీడర్ షమిభాషా, ప్రతాపరెడ్డి , పూల రంగస్వామి, మద్దిలేటి, జోగయ్య శర్మ, అబ్దుల్ రజాక్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ అవసరం



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలోని అన్ని శానిటేషన్ డివిజన్ల పరిధిలో పారిశుద్ధ్య తనిఖీదారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ మరింత అవసరమని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ అన్నారు. సోమవారం ఆయన వెంకటరమణ కాలనీ, బాలాజీ నగర్, రామలింగేశ్వర నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. స్థానికులను కలుసుకుని, పారిశుద్ధ్య సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య తనిఖీదారులు నిత్యం క్షేత్రస్థాయిలో స్వచ్ఛత పనులను పర్యవేక్షించాలని, సమస్యలు వచ్చాక స్పందించడం కాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలని, డ్రైనేజీ కాలువలను ప్రతివారం శుభ్రం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు మునిస్వామి, రాజు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివిన విద్యార్థికి మెడిసిన్ సీటు.



మనగళం వెల్దుర్తి, కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామము ఎస్సీ కాలనీ పేద కుటుంబానికి చెందిన దాదిపోగు కార్తీక్ బాబు వెల్దుర్తి శారద కాన్వెంట్లో ప్రాథమిక విద్య పూర్తి చేసి, ఉన్నత విద్య ఆరో తరగతి నుంచి వెల్దుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10 వరకు ఎస్సీ హాస్టల్లో ఉంటూ చదివి, హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సహాయంతో చిన్నటేకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ చదివి, డాక్టర్ కావాలన్నా లక్ష్యంతో, విజయవాడలోని ప్రవేట్ కాలేజీలో నీట్ పరీక్ష కొరకు కోచింగ్ తీసుకొని నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ తెచ్చుకొని ,నేడు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ కడపలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల వారు గ్రామ పెద్దలు మరియూ ప్రజలు దాది పోగు కార్తీక్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కాలేజీలలో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం చాలా గొప్ప విషయం అని నేటి యువతకు విద్యార్థిని, విద్యార్థులకు దాది పోగు కార్తీక్ గొప్ప స్ఫూర్తి ప్రధాత అని కార్తీక్ బాబు కు చదవాలన్న పట్టుదల వుందని నిరంతరం కృషి చేశాడని ఆయన తల్లి దండ్రులు దాదీపోగు నవీన్ దంపతులు, ఆయనకు చదువు చెప్పిన గురువులు అభినందనీయులని వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.దేవుని ఆశీస్సులు మరియు కార్తీక్ స్వయం కృషితో గొప్ప వైద్యుడై ఎంతోమందికి సేవా చేయాలని కోరారు.

## క్రీడల్లో సాధించిన విజయాలు జిల్లాకు గౌరవం



**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : విద్యార్థులు క్రీడల్లో సాధించిన విజయాలు జిల్లాకు గౌరవం తీసుకొని వస్తాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జార?ండ్ లో జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రెండు,మూడు, నాల్గవ స్థానాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించి సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 19, 20, 21 తేదీలలో జార?ండ్ లో నిర్వహించిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కర్నూలు జిల్లాకు చెందిన ఎస్ఎండి వలి, కౌశిక్, ఆరిఫ్ భాషా, టి.ప్రణీత, జై సాయి పల్లవి, అనిత, ఎం శ్రావణి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మూడు స్థానాలు సాధించడం అభినందనీయమన్నారు. క్రీడలతో పాటు విద్యలోనూ అద్భుత ప్రతిభ కనబరచాలని కలెక్టర్ విద్యార్థులను సూచించారు. అదే విధంగా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహకరిస్తుందని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ లోకేష్ ఆర్డిన సెక్రటరీ వేణుగోపాల్, జాయింట్ సెక్రెటరీ రేష్మ పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి



మనగళం, కర్నూలు సిటీ : దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరును కర్నూలు జిల్లాకు పెట్టాలని సోమవారం లెక్టరేట్ ముందు ఉన్న గాంధీ విగ్రహం దగ్గర సంజీవయ్య జిల్లా సాధన సమితి గౌరవాధ్యక్షులు నక్కల మిట్ట శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి పత్రం అందజేశారు. సంజీవయ్య పేరును కర్నూలు జిల్లాకు పెట్టాల్సిన ఆవశ్యత గురించి నక్కల మిట్టతోపాటు దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి దాసరి రామ శేషయ్య, కన్వీనర్ కృష్ణయ్య, గౌరవ సలహాదార దామోదరం రాధాకృష్ణ మూర్తి, సమితి నాయకులు నాగభూషణం,సి. వి. వర్మ, రోషన్ ఆలీ, అజయ్ కుమార్,తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల శేఖర్ తదితరులు ప్రజలకు వివరించారు. కార్యక్రమం లో వైఎస్సార్ సేవా దళ్, కర్నూలు జిల్లా అధ్యక్షులు కేదార్ నాథ్, మల్లికార్జున, గోవర్ధన్, రామయ్య, శీనన్న, గిరి, హరి, సత్యనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దాం

**- బి.వై. రామయ్య**
**-రూ.4.06 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు ఆమోదం**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగర ప్రజల భాగస్వామ్యంతో కర్నూలును అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. ఈ నెల 2న అనివార్య కారణాల వల్ల వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశాన్ని తిరిగి సోమవారం నిర్వహించారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ పి.విశ్వనాథ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. మొత్తం 15 తీర్మానాలను ఆమోదించారు. రూ.4.06 కోట్ల విలువ గల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. అదేవిధంగా నగరంలో రహదారులు, డ్రైనేజీ, పార్కులు, పైప్‌లైన్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పలు తీర్మానాలను ఆమోదించారు. అనంతరం జోన్ల ఏర్పాటు, వీధి దీపాల ఏర్పాటు, వీధి శునకాల బెడద నివారణ, శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడం, పారిశుద్ధ్యం, మున్సిపల్ పార్కింగ్ ప్రదేశాల్లో వ్యాపారాల నిషేధం, వినాయకచవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాల వద్ద స్వచ్ఛత పనుల కోసం యాక్షన్ ప్లాన్ వంటి అంశాలపై చర్చించారు. వార్డుల్లో కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌హెచ్-340సి రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. వెంచర్లలో మౌలిక వసతులు కల్పించని రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్లూరు పరిధిలో నుంచే ఆదాయం ఎక్కువగా వస్తున్నప్పటికీ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని ఆయన తెలిపారు. వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టబోతున్నామని, వినాయకచవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాల వద్ద స్వచ్ఛత కోసం ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన అంశాలను పరిష్కరిస్తామని, నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారం తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, వాజిద్, టీపీఆర్ఓ శ్రీనివాసులు, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆమోదించిన తీర్మానాలు

%25వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో రూ.45 లక్షలతో పైప్‌లైన్ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. 43వ వార్డు సీసీ డ్రైన్, సీసీ రహదారి నిర్మాణానికి రూ.27 లక్షలు కేటాయించారు. 44వ వార్డు వీనస్ కాలనీ పార్క్ అభివృద్ధికి రూ.44 లక్షలు మంజూరు చేశారు. 45వ వార్డు వెంకటరమణ కాలనీ, ప్రేమ్‌నగర్ ప్రాంతాల్లో రూ.49 లక్షలతో సీసీ రహదారి, సీసీ డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జోహరపురం డంప్‌యార్డు నుండి ఇందిరమ్మ కాలనీ వరకు బీటీ రోడ్ మరమ్మత్తులు చేపట్టేందుకు రూ.26 లక్షలు కేటాయించారు. 26వ వార్డు దేవనగర్‌లో సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయించారు. 38వ వార్డు ఎల్.పేట, మునగాలపాడు ప్రాంతాల్లో సీసీ రహదారి, సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.56 లక్షలు కేటాయించారు. 38వ వార్డు సమతానగర్, సాయినగర్ ప్రాంతాల్లో సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.54.50 లక్షలు కేటాయించారు. 39వ వార్డు అంబేద్కర్ నగరంలో రూ.42 లక్షలతో సీసీ డ్రైన్, సీసీ రహదారి నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. 40వ వార్డు లక్ష్మణ్‌సింగ్ కాలనీ, మమతానగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, రహదారుల నిర్మాణానికి రూ.47.50 లక్షలు కేటాయించారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వీధి వ్యాపారుల కోసం వివిధ ప్రాంతాలను గ్రీన్ జోన్%-%46, రెడ్ జోన్%-%51, అంబర్ జోన్%-%31గా విభజించి, అందులో ఏర్పాటు చేయాల్సిన షాపుల సంఖ్యలను ఆమోదించారు. లక్ష్మీపురం గ్రామ సర్వే నెం.793 పార్ట్‌లో 6 ఎకరాల విస్తీర్ణంలో గ్రీన్‌కో సంస్థ సి.ఎస్.ఆర్. నిధులతో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు నిరభ్యంతర ధృవీకరణ పత్రం ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. కల్లూరు గ్రామ సర్వే నెం.585లో 15 సెంట్ల స్థలంలో శాంతి మనల మహిళా సమైఖ్య వారు స్త్రీ శక్తి భవనం/కార్యాలయం నిర్మించేందుకు నిరభ్యంతర ధృవీకరణ పత్రం ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. ప్రజారోగ్య విభాగం ఆప్కాస్ కింద పనిచేస్తూ మరణించిన జె.రాముడు స్థానంలో ఆయన కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం ఇవ్వడానికి ఆమోదం తెలిపారు. గార్గేపురం డంప్‌యార్డు వద్ద ఆంటోనీ లారా ఎన్విరో సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ ప్లాంట్ ద్వారా చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి కోసం 15 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపారు.



## కర్నూలు కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల నిరసన




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో దివ్యాంగులు కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం ముందు సోమవారం పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఎప్పటి నుంచో వస్తున్న పింఛన్ లను తొలగిస్తున్నట్లు నోటీసులు ఇచ్చారని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజామనెమ్మ, గోపాల్, గౌరవాధ్యక్షులు ఆనంద్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని, తగ్గించిన పర్సెంటేజ్ ను పెంచి సంక్షేమ పథకాలకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. దివ్యాంగులు వయసు పెరిగే కొద్దీ తమ వైఖల్యం కారణంగా మరింత పని చేయలేని వారుగా తయారవుతారన్నారు. కేవలం కూటమి ప్రభుత్వం తమ భారాన్ని తగ్గించుకోవడం లో భాగంగానే 60 ఏళ్ళు నిండిన వికలాంగులను వృద్ధాప్య పెన్షన్ లో కలపడం కంటే దౌర్భాగ్యం మరొకటి లేదని విమర్శించారు. తొలగించింన పింఛన్ లను పునరుద్ధరించుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## యూరియా గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్



మనగళం, నంద్యాల: జిల్లాలో నిల్వ ఉన్న యూరియా లభ్యతపై మార్క్ఫెడ్ గోడౌన్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం స్థానిక అయ్యలూరిమెట్టలోని మార్క్ఫెడ్ రేఖా గోడౌన్ లో నిల్వ ఉంచిన యూరియా నిల్వలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా....మార్క్ఫెడ్ కు సంబంధించిన రేఖా గోడౌన్స్ లో నిల్వ ఉంచిన యూరియా నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో అవసరమైన గ్రామాలకు యూరియా ఎటువంటి కొరత లేకుండా సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎరువుల దుకాణలు, ప్రాథమిక పరపతి సంఘాలు, రైతు సేవా కేంద్రాలలో యూరియా అమ్మకాలను డిబిటిలో నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా కూడా ఎంఆర్పీ కంటే అధిక ధరలకి విక్రాయించినా, కృత్రిమ కొరత సృష్టించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాకు త్వరలో దాదాపు 2300 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక
కర్నూల్ న్యూస్
మంగళవారం
26 - 08 - 2025


# ముగిసిన ఎన్.ఎం.డి.సి.హైదరాబాద్ మారథాన్

**– 28 వేల మంది ఔత్సాహికుల...హాజరు – కర్నూలు నుంచి హాజరైన మారథాన్ రన్నర్ టి.హిమబింధు**

(మన గళం,కర్నూలు క్రీడలు) : ఎన్.ఎం.డి.సి. హైదరాబాద్ మారథాన్ ముగిసింది. 2011 నుంచి ఈ కార్యక్రమం మారథాన్, హాఫ్ మారథాన్ విభాగాల్లో కొనసాగుతోంది. ఇదే క్రమంలో తాజాగా ఆగస్టు23-24,2005న ఈ కార్యక్రమం జరిగింది. ప్రతి ఒక్కరిని కలపడం,రన్నింగ్ ప్రాధాన్యతను చాటి చెప్పడం లాంటి ఉదాత్త భావనలతో కొనసాగిన ఈ కార్యక్రమంలో ఈ పర్యాయం 28 వేల మంది ఔత్సాహిక రన్నర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కర్నూలు నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ కు చెందిన మారథాన్ రన్నర్ టి.హిమబింధు హాజరయ్యారు. దేశంలోనే అతి క్లిష్టమైన ఈ హాఫ్ మారథాన్ లో 3 మేజర్ ఫ్లైఓవర్ల మీదుగా తాను 21 కిలోమీటర్ల మేర పరిగెత్తి, తన ప్రతిభను ఆమె ప్రదర్శించారు. ఈ హాఫ్ మారథాన్ ను తాను కేవలం 2 గంటల 53 నిమిషాల్లోనే ముగించడం గమనార్హం.









# సర్టిఫికేట్ వెరిఫికేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరక్కూడదు



– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు సిటీ : మెగా డీఎస్సీ అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరక్కూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. సోమవారం నన్నూరు టోల్ ప్లాజా వద్ద శ్రీనివాస బీఎడ్ కాలేజీ, రాఘవేంద్ర బీఎడ్ కాలేజీ లో మెగా డీఎస్సీ 2025 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు సంబంధించి చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీఎస్సీ వెరిఫికేషన్ కేంద్రాలకు సర్టిఫికెట్ల పరిశీల నిమిత్తం హాజరయ్యే అభ్యర్థులు ఏ చిన్న సమస్య ఎదుర్కొనడానికి వీల్లేదన్నారు. ఇంటర్నెట్, విద్యుత్ సదుపాయాలకు అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ల ధ్రువీకరణ కీలకమైనదని, క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. సబ్జెక్టు వారీగా ఏర్పాటు చేసిన గదులను కలియదిరిగి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాల్లో ఎంతమంది అభ్యర్థులు హాజరుకానున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధృవీకరణ పత్రాల పరిశీలనలో వచ్చే ఇబ్బందులు, వాటిని ఎలా అధిగమించాలో కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2600 అభ్యర్థులు ఎంపికయ్యారని, సర్టిఫికెట్ల పరిశీలన నిమిత్తం 54 బృందాలను ఏర్పాటు చేశామని, అదనంగా మరో కొన్ని బృందాలు ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారి కలెక్టర్ కి వివరించారు. ఎంపిక జాబితా రాష్ట్రం నుంచి విడుదల కావలసిన నేపథ్యంలో ఏ క్షణాన వెరిఫికేషన్ కు ఆదేశాలు అందుతాయో వెంటనే నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని డిఇఓ కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పాల్, నంద్యాల డీఈవో జనార్దన్ రెడ్డి, డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్ప మాట్లాడుతూ ప్రధానంగా కర్నూలు జిల్లాలో ఉన్న ఆదోని మెడికల్ కాలేజీని నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రభుత్వమే అడ్మిషన్స్ నిర్వహించాలన్నారు. కర్నూలు నగరంలో ఉన్న కె.వి.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతిని కల్పించాలన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ బిసి ప్రీమెట్రిక్ సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆలూరు మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల బిసి ప్రీమెట్రిక్ సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా రెండు సంవత్సరాలు కావస్తున్న విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. యువగలం పాదయాత్రలో ఇప్పటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మేము అధికారంలోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయి రూ. 6,400 కోట్ల తక్షణమే విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, నేటికీ అతీగతీ లేదని ధ్వజమెత్తారు. జిల్లాలో దాదాపుగా 2వేల మంది విద్యార్థులు పైగా బీసీ,ఎస్టీ, ఎస్సీ మైనారిటీ వర్గాల విద్యార్థులు సంక్షేమ హాస్టల్స్ లో విద్యనభ్యసిస్తున్నారని, కనీస మౌలికి వసతులు కరువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు విద్యార్థులకు అవసరమైన ట్రంకు పెట్టెలు, బెడ్ షీట్లు, దోమతెరలు ఇతర అవసరమైన వస్తువులు ప్రభుత్వం సరఫరా చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రతి విద్యార్థికి నెలకు రు. 3 వేలు మెస్ బిల్లులు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు రియంబర్స్మెంట్ అందించాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, అంజి, విజయ్, అమర్ జిల్లా సహాయ కార్యదర్శిలు అబు బకర్, లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు రాము, ఆర్యన్,సంజయ్, విల్సన్, భాస్కర్, యోగి, చరణ్ తదితరులు పాల్గొన్నారు

# నేత్రదానంపై అవగాహన కల్పించాలి

మనగళం, కర్నూలు సిటీ : నేత్రదానం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల కరపత్రికలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ నేత్రదానం చేయండి... మరో ఇద్దరు చూపు లేని వారికి చూపును ప్రసాదించండి అనే నినాదంతో పక్షోత్సవాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలో విద్యార్థుల నేత్రదానంపై అపోహలను తొలగించి చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి సి ఎస్ ఆర్ ఎం ఓ డా.వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, ట్రాన్స్ ప్లాంట్ కోఆర్డినేటర్స్, సంపత్, ఆర్షద్ బాషా, కార్నియా రికవరీ టెక్నీషియన్స్, గంగాధర్, జి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలు పెంపొందించుకోవాలి




మనగళం, కర్నూలు సిటీ : విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలని ప్రముఖగ్యాస్ట్రో ఇంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. సెయింట్ జోసెఫ్ ఇంటర్ జూనియర్ కాలేజీలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సోమవారం మెమెంటోలు సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ నే విద్యార్థులు సెల్ ఫోన్ కు సోషల్ మీడియాకు బానిసలుగా మారి తమ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత సోషల్ మీడియాలో యూట్యూబ్లో కార్యక్రమాలను చూసి ప్రభావితమై క్రిమినల్స్ గా మారుతున్నారన్నారు. జాతీయ ఉద్యమ నాయకులు, స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న మహనీయుల బాటలో పయనించాలని, సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. సెంట్ జోసెఫ్ కళాశాలల డీన్ శౌరిల్ రెడ్డి మాట్లాడుతూ నేడు మీడియా ఆయా ఆయా పార్టీల విధానాలు తెలియజేసే సాధనాలుగా ఉన్నాయన్నారు. పత్రికల్లో వార్తలు విభిన్నంగా ఏది నిజమో తెలుసుకోలేని విధంగా వస్తున్నాయన్నారు. వాపక్ష సాహిత్యాన్ని, నిజమైన వార్తలను నిర్భయంగా ప్రచురించే పత్రికలకు ఆదరణ తగ్గదన్నారు. విద్యార్థులు పత్రికా పఠనం అలవర్చుకోవాలన్నారు. సామాజిక సేవలో విద్యార్థులు పాలు పంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం బాధ్యులు ధనుంజయ, ఇంటర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శాంత మేడం, భాను ప్రసాద్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి




మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, ప్రతిరోజూ ప్రజల నుండి వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ (%ూ+=ూ%) కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 24 అర్జీలు స్వీకరించారు. ఈ ఫిర్యాదులన్నింటినీ నిర్దేశిత గడువులోపు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాష, స్వర్ణలత, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను వేగవంతంగా పరిష్కరించండి



మనగళం, నంద్యాల: ప్రజా అర్జీలను వేగవంతంగా జాగ్రత్తగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా అభిప్రాయ సేకరణకు సంబంధించి బండి ఆత్మకూరు, నందికొట్కూరు, నంద్యాల, గోస్పాడు, బనగానపల్లె, చాగలమర్రి మండలాల్లో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీదారుడి సంతృప్తి పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుందని, జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

వికలాంగుల పింఛన్ మంజూరు చేయించండి కోయిలకుంట్ల మండలం, వల్లంపాడు గ్రామానికి చెందిన కత్తి వెంకట సుబ్బయ్య తనకు 44 శాతం వైకల్యం ఉందని తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. రుద్రవరం మండలం, కోటకొండ గ్రామానికి చెందిన జె.రోజమ్మ వారికి 22/2బి సర్వే నెంలో రెండు ఎకరాల పొలం ఉందని, ఆన్లైన్ లో ఒక ఎకరా పొలం వేరే వ్యక్తి పేరు మీద నమోదు అయ్యిందని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. బేరంచర్ల మండలానికి చెందిన ఆర్.నాగమ్మ తన భర్త చనిపోయి సంవత్సరం అయ్యిందని, తనకు వితంతు పింఛన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 334 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయానికి అభినందనలు

మనగళం, కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సహృదయంతో ఈనెల 27 నుండి జరిగే వినాయక చవితి నవరాత్రుల పందిర్లలో కావలసిన విద్యుత్తుని "ఉచితంగా" ఇవ్వాలని నిర్ణయించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో చిన్న చిన్న పల్లెల్లో,బస్తీలలో భక్తితో ఏర్పాటు చేసుకునే గణేష్ మండపాలకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని ఈనెల 13వ తేదీన సీఎం నారా చంద్రబాబునాయుడికి సమితి పెద్దలు కలిసి విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించారని సంతోషం వ్యక్తం చేశారు. ఉచితంగా విద్యుత్తు సౌకర్యం కల్పించాలని నిర్ణయించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కు ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి కోరిన మేరకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు,ఎలాంటి రుసుములు లేకుండా ఇవ్వడము, అన్ని స్థాయిలలో అధికార యంత్రాంగం స్థానిక గణేశు ఉత్సవ సమితి సమన్వయంతో వినాయక నవరాత్రులను విజయవంతం చేయాలని నిర్ణయించడంతో పాటుగా ఉచిత విద్యుత్తు కూడా ఏర్పాటు చేయడంతో ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు గోకరాజు గంగరాజు గారు, అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోడుమూరు పట్టణంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో సోమవారం ఉదయం కూటమి ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో 6 హామీలు అమల చేస్తున్న సందర్భంగా కోడుమూరు పట్టణం నందు పెద్ద ఎత్తున మహిళలతో మరియు స్థానిక ప్రజలతో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు మహిళలతో కలిసి కూటమి ప్రభుత్వం నాయకుల చిత్ర పటాలను పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మహిళ సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో మహిళలతో పాటు అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు కూటమి ప్రభుత్వం ఏడాదికి మూడు సిలిండర్లు, బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకం అన్నదాత సుఖీభవ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మెగా %ణూజ% ద్వారా ఉద్యోగాలు,అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు 5రూ.లకు భోజనం, మరెన్నో పథకాలు అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు. రాష్ట్రంలో మహిళలు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆ ఆడబిడ్డ నిధి నుండి నెలకు 1500 రూపాయలు అందజేసి సూపర్ సిక్స్ సూపర్ హిట్ అవుతుందన్నారు ముఖ్యంగా కోడుమూరు కి నీటి సమస్య గురించి మాట్లాడుతూ కోడుమూరు పట్టణ ప్రజలు చాలా కాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు ఈ నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి డి.విష్ణువర్ధన్ రెడ్డి కలసి సిఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. అనంతరం ప్రజల సమస్యలు నుండి అర్జీలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, మండలాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,అధికారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310